తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-09- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 14 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


గౌలీగూడ నుంచి హర్యానా దాకా

# ఎదిగిన దత్తన్న


- ఆయనెప్పుడూ ప్రజలకు దూరం కాలేదు
- దత్తన్నతో నాకు సన్నిహిత సంబంధముంది
- ప్రజల కథే.. నా ఆత్మకథ పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ అందరివాడని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయనెప్పుడూ ప్రజలకు దూరం కాలేదని చెప్పారు. దత్తన్నతో తనకు సన్నిహిత సంబంధముందని తెలిపారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన "ప్రజల కథే..నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లోని శిల్ప కళావేదికలో జరిగింది.

మిగతా 2లో..





## రాష్ట్ర క్యాబినెట్‌లోకి

# కొత్తగా ముగ్గురు

## గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి మంత్రులు ప్రమాణం

- దర్బార్ హాల్‌లో ఘనంగా కార్యక్రమం
- వివేక్ ఇంగ్లీష్‌లో, మిగిలిన వారు తెలుగులో ప్రమాణం
- ప్రముఖుల హాజరుతో వైభవంగా వేడుక
- మూడు మంత్రిపదవులు ఇంకా ఖాళీగా
- రెండో దఫా విస్తరణపై ఊహాగానాలు
- ఏడున్నర నెలల తర్వాత విస్తరణకు ముహూర్తం
- జాతీయ గీతంతో ప్రారంభమై ముగిసిన కార్యక్రమం
- సీఎం, గవర్నర్ అభినందనలు తెలిపిన విధానం
- ప్రధాన అతిథులుగా రాజకీయం, పరిపాలనా ప్రముఖులు
- గ్రూప్ ఫొటోలో నేతల ఉత్సాహం
- కేబినెట్ పూర్తి రూపు దిశగా అడుగులు
- గాంధీభవన్ వర్గాల్లో రెండో విడత చర్చలు





హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్)లు ప్రమాణ స్వీకారం చేశారు. ఊహించినట్టుగానే ఈ దఫాలో ఈ ముగ్గురికే మంత్రులుగా అవకాశం లభించింది. ఆదివారం మధ్యాహ్నం 12:13 నిమిషాలకు రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసింది.

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇకలేరు

అనారోగ్యంతో కన్నుమూసిన ఎమ్మెల్యే

- గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన కేసీఆర్



గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పరిస్థితి విషమించటంతో ఆదివారం కన్నుమూశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

-తెలంగాణ ముచ్చట్లు



వివరణ 2లో..

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరగలేదని ఈసీ స్పష్టం

- రాహుల్ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండన
- "సందేహాలుంటే నేరుగా లేఖ రాయండి" – ఈసీ సూచన
- సీసీటీవీ ఫుటేజీ పిటిషన్‌కు ఈసీ గ్రీన్‌సిగ్నల్
- ఓటర్ల గోప్యతపై కఠినమైన నిబంధనలు
- బూత్ ఏజెంట్లను రాహుల్ అనుమానించడం అసంభవం

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి కొట్టిపారేసింది. అందుకు ఆస్కారమే లేదని పేర్కొంది.

మిగతా 2లో..






## వైట్‌హౌస్ డేటా యాక్సెస్ చేసిన ఎలాన్ మస్క్

2లో..

- ట్రంప్ పరిపాలనలో అనుమతితో డేటా ట్రాన్స్‌మిషన్
- భద్రతా అధికారుల హెచ్చరికలకూ డోజ్ పట్టించుకోలేదు



## చేప ప్రసాదం పంపిణీ.. ప్రారంభించిన మంత్రి పొన్నం

- నేతల చేతుల మీదుగా చేపమందు ప్రారంభం
- మృగశిర కార్తె నేపథ్యంలో భక్తుల రద్దీ
- చేప పిల్లల విక్రయాలు 47 వేల దాటినట్లు అధికారులు
- చేపమందు కోసం వచ్చిన వృద్ధుడికి హార్ట్‌స్ట్రోక్



## నేడు సిట్ ముందుకు ప్రభాకర్‌రావు!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1 ప్రభాకర్‌రావు
- సుప్రీం ఊరటతో తిరిగొచ్చిన మాజీ ఎస్ఐబీ చీఫ్
- అమెరికాలో భారత ఎంబసీ ద్వారా ఎమర్జెన్సీ సర్టిఫికెట్
- హైదరాబాద్ చేరుకున్న ప్రభాకర్ – ఇమిగ్రేషన్ విచారణ
- సిట్ ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం



హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆ విభాగం మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు సోమవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. సుదీర్ఘకాలం అమెరికాలో తలదాచుకున్న ఆయనపై ఎల్ఓసీ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయించిన పోలీసులు ఆయన పాస్‌పోర్టునూ రద్దు చేయించారు.

మిగతా 2లో..



## అఖిల్-జైనబ్‌ల వివాహ రిసెప్షన్‌కు సీఎం రేవంత్ రెడ్డి

సినీ నటుడు అక్కినేని అఖిల్-జైనబ్‌ల వివాహ రిసెప్షన్ హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏపీ మంత్రి సత్యకుమార్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# రాష్ట్ర క్యాబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ గీతాలాపన అనంతరం తొలుత వివేక్ వెంకటస్వామి, ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్, అనంతరం వాకిటి శ్రీహరిల చేత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణం చేయించారు. దైవ సాక్షిగానే వివేక్ ఇంగ్లిష్‌లో, మిగిలిన ఇద్దరు తెలుగులో ప్రమాణం చేశారు. ఈ ముగ్గురిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు పూలబొకేలు ఇచ్చి అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మరోమారు జాతీయగీతాలాపనతో 12:22 నిమిషాలకు ప్రమాణ కార్యక్రమం ముగిసింది.

నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కొత్త మంత్రుల కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు, కేబినెట్ మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు.

రాజ్‌భవన్‌లో వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్‌తో మంత్రులుగా ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో సీఎం రేవంత్

**మరో మూడు బెర్తులు ఖాళీగానే...**

కొత్తగా ముగ్గురు ప్రమాణం చేయడంతో రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్య 15కు చేరింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, మరో 11 మంది కేబినెట్‌లో ఉన్నారు. వీరికి తోడు మరో ముగ్గురు కొత్తగా మంత్రులు కాగా, ఇంకా మూడు బెర్తులు ఖాళీగానే ఉండిపోయాయి. ఈ మూడు బెర్తులను కూడా వీలున్నంత త్వరలోనే భర్తీ చేయాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రెండో దఫా కేబినెట్ విస్తరణ ఉంటుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సరిగ్గా సంవత్సరం ఏడు నెలల తర్వాత విస్తరణకు ముహూర్తం కుదిరింది. 2023, డిసెంబర్ 7న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగా, మళ్లీ 2025, జూన్ 8న తొలిదఫా విస్తరణ జరిగింది. అదిగో.. ఇదిగో అంటూ పలుమార్లు వాయిదా పడిన అనంతరం ఎట్టకేలకు ముగ్గురిని కేబినెట్‌లో తీసుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం గమనార్హం.

## గౌలీగూడ నుంచి హర్యానా దాకా
# ఎదిగిన దత్తన్న

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌తోపాటు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ...గౌలీగూడ గల్లీ నుంచి హర్యానా వరకు ఎదిగిన దత్తాత్రేయది సుదీర్ఘ ప్రయాణమని కొనియాడారు. ఆయన జీవితంలో ఎన్నో పదవులు అధిష్టించినా ఎప్పుడూ ప్రజలకు దూరం కాలేదని గుర్తు చేశారు. దత్తాత్రేయతో వ్యక్తిగతంగా తనకు చాలా సన్నిహిత సంబంధం ఉందని తెలిపారు. ఆయన్ని తాను చాలా దగ్గరగా చూశానని వివరించారు. అజాత శత్రువు అనే పదం బండారు దత్తాత్రేయకు సరిగ్గా సరిపోతుందని చెప్పారు. దేశ స్థాయిలో అటల్ బిహారీ వాజ్ పేయిలా రాష్ట్రంలో బండారు దత్తాత్రేయ ఉన్నారని కొనియాడారు. పదవిలో ఉన్నా లేకున్నా మన రాష్ట్రంలో దత్తాత్రేయని రాజకీయాలకు అతీతంగా గౌరవిస్తారని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి అందరూ హాజరవుతారని గుర్తు చేశారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవారు ఆయన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని తెలిపారు. జంటనగరాల్లో పేదలకు కష్టం వచ్చినపుడు గుర్తొచ్చేది ఇద్దరే నాయకులు.. ఒకరు పీజేఆర్, మరొకరు దత్తాత్రేయని ప్రశంసించారు. తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో పీజేఆర్, దత్తాత్రేయ స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుందన్నారు.



# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇకలేరు

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పరిస్థితి విషమించటంతో ఆదివారం కన్నుమూశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు గోపీనాథ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసంలో ఉంచిన ఆయన భౌతికకాయాన్ని కేసీఆర్ సందర్శించి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేసీఆర్ వెంట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తదితరులున్నారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో గోపీనాథ్ అంత్యక్రియలను నిర్వహించారు.



# వైట్‌హౌస్ డేటా యాక్సెస్ చేసిన ఎలాన్ మస్క్

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలో పనిచేసిన 'డోజ్' బృందం వైట్‌హౌస్‌లోని డేటాను భారీగా యాక్సెస్ చేసింది. 'వాషింగ్టన్ పోస్ట్' కథనం ప్రకారం.. ఈ డేటా ట్రాన్స్‌మిషన్ గోప్యంగా జరిగింది. దీనికి రికార్డులు కానీ, ఏ విధంగా ట్రాన్స్‌మిషన్ అయిందో గుర్తించే అవకాశం కానీ లేకుండాపోయింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ అనుమతితోనే ఇదంతా జరిగింది. అంతర్గత భద్రతాధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, డోజ్ టీమ్స్ పట్టించుకోలేదు. వైట్‌హౌస్ డేటాను మస్క్ కాపీ చేశారన్న ఆరోపణలను అమెరికన్ సీక్రెట్ సర్వీస్ తోసిపుచ్చింది. అయితే డోజ్ టీమ్‌పై ఈ తరహా ఆరోపణలు కొత్త కాదు.



# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరగలేదని ఈసీ స్పష్టం

(మొదటి పేజీ తరువాయి)




''ఎన్నికల ప్రక్రియపై అనుమానాలుంటే నేరుగా మాకు లేఖ రాయండి. బదులిస్తాం. అవకతవకలు జరిగినట్లు భావిస్తే హైకోర్టుకు వెళ్లొచ్చు.

మహారాష్ట్ర పోలింగ్ కేంద్రాల సీసీటీవీ ఫుటేజీ కావాలంటూ పిటిషన్ దాఖలు చేయవచ్చు. అప్పుడు ఫుటేజీని న్యాయస్థానం క్షుణ్ణంగా పరిశీలిస్తుంది'' అని ఈసీ వర్గాలు ఆదివారం స్పష్టం చేశాయి. ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సమగ్రత, ఓటర్ల గోప్యతను ఈసీ కచ్చితంగా పరిరక్షిస్తుందని తెలిపాయి. ఓటర్ల గోప్యతపై దాడి చేయాలనుకోవడం సరైంది కాదని సూచించాయి. మహారాష్ట్రలో ఓటర్ల జాబితాను తారుమారు చేశారంటూ రాహుల్ చేసిన ఆరోపణలను ఖండించాయి. కాంగ్రెస్ అభ్యర్థులు స్వయంగా నియమించిన బూత్‌స్థాయి ఏజెంట్లు, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లను రాహుల్ అనుమానిస్తున్నారని ఆక్షేపించాయి. అసెంబ్లీ ఎన్నికలపై అనుమానాలు నివృత్తి చేయడానికి గత నెల 15న కాంగ్రెస్ నేతలను ఆహ్వానిస్తే ఎవరూ రాలేదని పేర్కొన్నాయి. ఎన్నికల్లో ప్రతికూల తీర్పు వస్తే ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం అసంబద్ధమని స్పష్టంచేశాయి.

**ప్రజాతీర్పు అపహాస్యం: ఫడ్నవీస్**

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిందీ సమీక్ష చేసుకోకుండా ప్రజాతీర్పును రాహుల్ అపహాస్యం చేస్తున్నారని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించడాన్ని తట్టుకోలేక నిందలు వేస్తున్నారని ఆదివారం ఓ ఆంగ్ల పత్రికకు రాసిన వ్యాసంలో ఆరోపించారు. శనివారం రాహుల్ కూడా అదే పత్రికకు రాసిన వ్యాసంలో మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటూ ఆరోపణలు చేయడం తెలిసిందే. ''మహారాష్ట్రలో భారీగా బోగస్ ఓటర్లను చేర్పించారని, సాయంత్రం ఓటింగ్ శాతం అకస్మాత్తుగా పెరిగిందని అనడం పెద్ద జోక్. యువ ఓటర్ల సంఖ్య పెరగడం మామూలే. క్యూ నుంచున్న వారిని సమయం ముగిసినా ఓటేసేందుకు అనుమతి స్తారని తెలియదా?'' అని ప్రశ్నించారు.



# చేప ప్రసాదం పంపిణీ.. ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం బత్తిని సోదరుల చేపమందు ప్రసాదాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్, నాయకుడు మధుయాష్కీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. మృగశిర కార్తె రోజు చేపప్రసాదం తీసుకోవడం వల్ల అస్తమా తగ్గుతుందని చాలామంది నమ్ముతుంటారని తెలిపారు. రాత్రి 7గంటల వరకు 47వేల చేప పిల్లల విక్రయాలు జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీలో మెదక్ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ (75) చేపమందు కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు వచ్చి క్యూలో నిల్చున్నాడు. ఆ సమయంలో ఆయనకు హార్ట్ స్ట్రోక్ వచ్చి పడిపోయాడు. వైద్య సిబ్బంది సీపీఆర్ చేయగా, అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

# నేడు సిట్ ముందుకు ప్రభాకర్‌రావు!

(మొదటి పేజీ తరువాయి)

గత నెల్లో సుప్రీంకోర్టు స్వల్ప ఊరట ఇవ్వడంతో ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆయన అమెరికాలోని భారత ఎంబసీకి పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకుని, గత శుక్రవారం ఎమర్జెన్సీ సర్టిఫికెట్ పొందారు. దీని ఆధారంగా ఆయన ఆదివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. నిర్ణీత గడువులోగా సిట్ ఎదుట విచారణకు హాజరుకావాల్సి ఉండటంతో సోమ వారం జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రానున్నారని సమాచారం. అక్కడే అధికారుల ఎదుట విచారణకు హాజరవుతారు.

అన్ని నివేదికలు క్రోడీకరించి...

ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన తర్వాత పోలీసులు నలుగురు నిందితులు పి.రాధాకిషన్‌రావు, ఎన్.భుజంగరావు, ఎం.తిరుపతన్న, డి.ప్రణీత్‌రావులను అరెస్టు చేశారు. మరో నిందితుడు శ్రవణ్‌కుమార్‌రావుకు సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ ఐదుగురితోపాటు పదుల సంఖ్యలో సాక్షుల్ని విచారించి వాంగ్మూలాలు నమోదు చేశారు. టెలికం సర్వీసు ప్రొవైడర్లతోపాటు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నుంచి అనేక నివేదికలు పొందారు. వీటన్నింటినీ క్రోడీకరించిన పోలీసులు ప్రభాకర్‌రావును ప్రశ్నించడానికి ప్రశ్నావళి సిద్ధం చేశారు.

వీటి ఆధారంగా ఆయన్ను సుదీర్ఘంగా విచారించాల్సి ఉందని, అవసరమైతే ఆయన రెండు మూడుసార్లు విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు. అరెస్ట్ నుంచి ఊరట ఇస్తూ పోలీసుల విచారణకు పూర్తిగా సహకరించాలని సుప్రీంకోర్టు ఆయనకు షరతు విధించింది. ఆగస్టు 5న ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను మరోసారి విచారించనుంది. ఈలోపు ప్రభాకర్‌రావు విచారణకు సహకరించకుంటే ఆ విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి కస్టోడియల్ విచారణకు అనుమతి కోరతామని పోలీసు ఉన్నతాధికారి ఒకరు అన్నారు.

# సహాయ పరికరాల దరఖాస్తూ గడువు జూన్ 30 వరకు పొడగించాలి

◆ ఎన్.పీ.ఆర్.డీ. రాష్ట్ర కమిటీ

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

వికలాంగులు సహాయ పరికరాల పొందెందుకు దరఖాస్తూ గడువు జూన్ 30 వరకు పొడగించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ సవరించకుంటే ఆందోళన చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ హేచ్చరిస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సహాయ పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయించడం పట్ల ఎన్.పీ.ఆర్.డీ.తెలంగాణ రాష్ట్ర కమిటీ హర్షం ప్రకటిస్తుంది.కానీ టీవీసీసీ /సి1/119/2024 నోటిఫికేషన్ తేదీ 06.06.2025 నాడు విడుదల చేసినారు. ఇందులో 07.06.2025 నుండి 18.06.2025 తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తూ చేసిన వారికి మాత్రమే పరికరాలు మంజూరు చేయాలని నిర్ణయం చేయడం సరైంది కాదు. కేవలం 11 రోజుల వ్యవదిలో దరఖాస్తుకు అవసరం అయిన సర్టిఫికెట్స్ తీసుకోవడం సాధ్యం కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలి. 35 కోట్ల రూపాయలతో పరికరాలు ఇవ్వాలని నిర్ణయం చేసిన అధికారులు దరఖాస్తూ చేసుకోవడానికి కనీసం 30 రోజుల సమయం అయిన ఇవ్వాలి. 11 రోజుల కాలపరిమితి పెట్టడం అంటే లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆన్లైన్లో దరఖాస్తూ చేయాలనే నిబంధన వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉంది.దరఖాస్తులు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలి. అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాము. టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య తక్షణమే జోక్యం చేసుకోవాలని, నోటిఫికేషన్ సవరించే విదంగా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాము.సహాయ పరికరాల దరఖాస్తూ కోసం అవసరం అయిన సమయాన్ని లబ్ధిదారులకు కేటాయించాలని లేకుంటే లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తామని ఎన్.పీ.ఆర్.డీ.హేచ్చరిస్తుంది.

# మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచ లంచెలు గా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం



పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరకు గోపినాథ్ తో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని ఆనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు.





## నాణ్యమైన వైద్య సేవలకు ప్రభుత్వ ఆసుపత్రులు

- ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి
- పేద ప్రజలకు వైద్య సేవలు విస్తృతపరచాలి
- ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పై
- సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్..!!
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**

రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్యపడుతుందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్, సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమగు మందులు నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

యువత స్వయం ఉపాధితో ఎదగాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో ఆదివారం నూతన శ్రీ రామలింగేశ్వర మెడికల్ షాప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి వైపు దృష్టి సారించాలని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించి,వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని సూచించారు. మెడికల్ షాప్ యజమాని రాజశేఖర్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి 53 వేలకు పైగా ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,బాలచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్,మాజీ అధ్యక్షులు బాబు రెడ్డి , ఉదయ్ సాగర్,ధర్మేందర్,సురేష్,సాగర్,శ్రీరామ్,దామోదర్,నరేష్,యాదయ్య,వెంకటేష్,రాము బాలరాజు,చరణ్,సతీష్,వడ్డే శేఖర్,మిల్లర్ రాజు,రవీందర్,ఐ అంజనేయులు, సి వెంకటయ్య,వివేక్,రామచంద్రయ్య, గుండెల ఆంజనేయులు,ఎండి లాల్,చందు రెడ్డి,డీలర్ శ్రీనివాసులు,కుమ్మారి కొండన్న,కావలి వెంకటయ్య,శివ సాగర్,విక్రమ్ రెడ్డి, ముదిగట్ల రామచంద్రయ్య గౌడ్,లింగమూర్తి,శివానందశ్యామ్ సుందర్,సాకా కృష్ణయ్య,యదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు, మెడికల్ షాప్ యజమాని కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం
- వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత విద్యను అభ్యసించి కష్టపడి చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సునీత,రజిఫా, శ్రీ నందిని విద్యార్థినిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధన ఉంటుందని తల్లి దండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని మధ్యాహ్నం భోజనం,పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, నోట్ బుక్స్,ప్రభుత్వమే పిల్లలకు అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, బాల చంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్,వివేక్,రవీందర్,ఉదయ్ సాగర్,ఎండి లాల్, విక్రమ్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## కార్యకర్త గాజుల శివ నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీరంగాపూర్ మండలానికి చెందిన బీ అర్ యస్ పార్టీ కార్యకర్త గాజుల శివ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. గాజుల శివ ఆహ్వానం మేరకు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథ నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి,నాయకులు నవీన్ రెడ్డి మాజీ రైతు సమితి అధ్యక్షులు గౌడ నాయక్,మాజీ మార్కెట్ డైరెక్టర్ జలీల్,పెంటయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ నేడు

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

వర్ధన్నపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని 13 డివిజన్లకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు సోమవారం పంపిణీ చేయనున్నారు.

హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పత్రాలు అందజేయనున్నారు.

మహానగరపాలక సంస్థ పరిధిలోని 13 డివిజన్లకు చెందిన 750 మందికి ఈ ఇండ్ల మంజూరుపై అధికారిక పత్రాలు ఇవ్వనున్నట్లు జిడబ్ల్యూఎంసి అధికారులు ఆదివారం వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, నగర మేయర్, గృహ నిర్మాణ శాఖ పీడీ, నగరపాలక కమిషనర్ తదితర అధికారులు హాజరుకానున్నారు.









## తలసేమియా చిన్నారుల కోసం సంకల్పతో కలిసి నడుస్తాం

- బాలాజీ ఎస్టేట్స్ తరుపున తలసేమియా చిన్నారులను విమానం ఎక్కిస్తాం
- మందుల పంపిణీ కార్యక్రమంలో బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి
- చిన్నారుల్లో మానసికస్థైర్యం పెరగాలి
- టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహరావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తలసేమియా చిన్నారుల బాదలను చెప్తుంటే విన్నామని, కాని వారిని చూస్తే మనసు చలించిపోతుందని బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు.సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహారావు పాల్గొని చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన సమయంలో ఒక్కసారి సూది గుచ్చి రక్తం తీస్తుంటే ఎంతో బాదవేసిందని, రక్తదాతలు సూది గుచ్చించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. అదే రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు నెలకు రెండుమూడు సార్లు సూదులు గుచ్చించుకునేందుకు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో తనకు అర్థమవుతందన్నారు. ఆ భగవంతుడు తలసేమియా చిన్నారులకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఇక నుండి తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు సంకల్ప సంస్థతో కలిసి నడుస్తామని అన్నారు. చిన్నారుల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్త దాన శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. చిన్నారుల్లో ఆనందం చూసేందుకు సంకల్ప సంస్థ పదవ తరగతి పాస్ అయిన వారిని విమానం ఎక్కిస్తుందని విన్నామని, ఈ సారి తమ బాలాజీ ఎస్టేట్ తరుపున 50 మంది తలసేమియా చిన్నారులను విమానం ఎక్కించి వారి సంతోషంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి గిరి సింహరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉండాలని అన్నారు. వ్యాధి వలన చిన్నారులకు వచ్చిన ప్రమాదం లేదని, ఆ వ్యాదిని తలుచుకొని బాదపడడం వలన త్వరగా అనారోగ్యాలకు పాలై జీవితాలను కోల్పోతారని అన్నారు. చిన్నారులు సాధారణ జీవితం గడిపేలా తల్లి దండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రమం తప్పకుండా రక్తం ఎక్కించుకుంటూ, మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్ భాస్కర్, వంశీకిరీటి, ఉపేందర్, మధు, ప్రముఖ మీడియా ప్రతినిధి అడప నాగేందర్, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- సీనియర్ జర్నలిస్టు సూరంపల్లి గోపాల్ చారి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సూరంపల్లి గోపాల్ చారి మాట్లాడుతూ..పెద్దమందడి మండలం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేయించి,నిర్మాణం చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి తెలియజేశారు. అదేవిధంగా పెద్దమందడి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనానికి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని అన్నారు.అదేవిధంగా జర్నలిస్టు పిల్లలకు ఉచిత చదువుతో పాటు ఉచిత వైద్యం సదుపాయం కల్పించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రాయితీ ప్రకటించి జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని వారు అన్నారు.



## ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా

- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే
- జర్నలిస్టులు ఆత్మీయ సమ్మేళనంలో మేఘా రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి అని ఎమ్మెల్యే మేఘా పేర్కొన్నారు.వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు చేయాలన్నారు.గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం.త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ.జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాలన నందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాలను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్యప్రజలకునిత్యావసరాలను సమాకూర్చడంల,రైతులకు వ్యాపారస్తులకు మౌలిక వసతులు,సాగు నీరు,విధ్యుత్ సౌకర్యాలు కల్పించడం విఫలమైదన్నారు.నిర్లక్ష్యానికిని స్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు.చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినా వనపర్తి జిల్లా, మండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు.జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ముగ్గురుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు..
- ఎస్సై శంకర్

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**

నిబంధనలకు విరుద్ధంగా. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శంకర్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రమైన అల్ల దుర్గంలోని ఐబి చౌరస్తాలో వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో ఆల్కహాల్ స్థాయిలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వాహనదారులకు అవగాహన కల్పించారు . రోడ్డు ప్రమాదాలను నివారణకు పోలీస్ శాఖ ఎన్నో చర్యలు చేపడుతున్న. రాంగ్ రూట్ నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి పంపిస్తే జరిమానుతోపాటు, కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 20 మంది వాహనదారులకు జరిమానా విధించారు కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రేషన్ బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలి

**సీపీయం జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ.**

**మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**



రామాయం పేట సివిల్ సప్లయ్ గోదాంలో రేషన్ బియ్యాన్ని, సివిల్ సప్లై అధికారుల చేతి వాటంతోనే, పక్కదారి పడుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే నర్సమ్మ ఆరోపించారు. ఆదివారం ఆమె ఒక ప్రకటనలో వివరిస్తూ.. ప్రభుత్వం నుండి రేషన్ షాపులకు సప్లయ్ కావలసిన సన్న బియ్యాన్ని, కొంతమంది పందికొక్కలు లాగా బుక్కుతున్నారని ఎద్దేవా చేశారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడంలో చేతివాటం చూపుతున్న, అధికారులను, అక్రమార్కులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం అందిస్తున్న, వాటిని పక్కదారి పట్టించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. రామాయం పేట లో సివిల్ సప్లయ్ గోదాం లో ఈనెల 7 వ తేదీన బక్రీద్ పండుగ రోజు సన్న బియ్యాన్ని కొంత మంది తరలించడం సరైంది కాదన్నారు.అధికారులు లేని సమయంలో, వాహనాలకు ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకుండా, సంతకాలు లేని పత్రాల తో బియ్యాని తరలించడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. కొంతమంది అధికారుల సహకారంతోనే ఇది సాధ్యమైందని, ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.





## ప్రతి ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలి

- ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెను నిర్మించి ఆదర్శంగా నిలవాలి
- టైగర్ జంగయ్య మాదిగ
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వనపర్తి జిల్లా ఇన్చార్జి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

సామాజిక , ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం అని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి టైగర్ జంగమయ్య అన్నారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.. ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడదాం.భారతదేశంలో అంబేద్కర్ ఉన్నప్పటి నుండి ఇంకా మిగిలి ఉన్న సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తాం. ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి అని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో దేశవ్యాప్తంగా పాలకులు పట్టించుకొని సమస్యలను గుర్తించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని టైగర్ జంగయ్య మాదిగ అన్నారు.వనపర్తి జిల్లాలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టైగర్ జంగయ్యమాదిగ హాజరయ్యారు. పాల్గొని ఆయన మాట్లాడుతూ మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.. ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడతామని,స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా,ప్రజల సమస్యలు పేదల బాధలు ఎక్కడ అక్కడనే మిగిలిపోయి ఉన్నాయని, అందుకే అంబేద్కర్ గారు ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం,ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు.ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎన్ఎస్ఎఫ్ నాయకులు, ఎమ్మార్పీస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.








# రెడ్డి రైతు పరపతి సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**

ధర్మసాగర్ మండల కేంద్రంలో రెడ్డి రైతు పొదుపు సహాయ సహకార సంఘం భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, రెడ్డి రైతు పరపతి సంఘం భవనం రెండుచరణల్లో, అనగా రెండు నుండి మూడు అంతస్తులుగా నిర్మించాలని సూచించారు. ఈ భవనం మహిళలకు, రైతులకు, కుల సంఘానికి ఉపయోగపడే విధంగా ఉండాలని చెప్పారు. భవన నిర్మాణానికి తొలి విడతగా రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రెడ్డి సామాజిక వర్గానికి ధర్మసాగర్ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉందని కొనియాడారు. రాజకీయంగా విభేదాలు ఉన్నా, కుల సంఘ పరంగా ఒక్కటిగా ఉండటం అవసరమని సూచించారు. భవనం నిర్మాణాన్ని ఆరు నెలల కాలంలో పూర్తి చేసి ప్రారంభోత్సవం జరుపుకోవాలన్నారు.

ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మార్చి 16న ముఖ్యమంత్రి స్వయంగా హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు సాధించేందుకు మీ అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజిరెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రాంచంద్రారెడ్డి, జయపాల్ రెడ్డి, రెడ్డి సంఘ నాయకులు, కులస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మడుపల్లి భాస్కర్ గౌడ్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన అలవాల.వెంకటనరసయ్య విజయలక్ష్మి దంపతుల కుమార్తె సాయి సౌమ్య వేణు.ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవలను ఆశీర్వదించిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు & ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్. ఉపాధ్యాయులు అలవాల జనార్ధన్, పర్చగాని తిరుపతిరావు, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్, తదితరులు ఆశీర్వదించారు..

## డుగురు పేకాటరాయుళ్లు అదుపులోకి తీసుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..

**ఏసీపీ టాస్క్ ఫోర్స్ ఎ సి పి శ్రీనివాసులు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో చింతకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకిష్టపూరం గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పేకాట అడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి తెలిపారు.

పేకాట అడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, చింతకాని పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి ఉయాలా శ్రీను,
ఎస్.కె . రహీమ్, పగిల్లా శివరమ కృష్ణ, గంటాలా రవీంద్ర, నకులురి రామారావు, మాండా సాయి కిరణ్, ఎస్కే .మస్తాన్ అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.19 వేల నగదు, 7 బైకులు , 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందుతులపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు చింతకాని ఎస్సై తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడితే ఏలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి మాదిగ జాతికి గర్వకారణం

- హర్షం వ్యక్తం చేసిన కొత్తపల్లి బిక్షపతి
- మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న సీఎంకు కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు కొత్తపల్లి బిక్షపతి

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణలో నూతన మంత్రివర్గ విస్తరణలో భాగంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మాదిగ సంఘాలలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు కొత్తపల్లి బిక్షపతి స్పందిస్తూ, ఈ నియామకం మాదిగ జాతికి గౌరవంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగ జాతికి చెందిన ముద్దుబిడ్డగా రాజకీయాల్లో నిలకడగా ఎదిగి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించడాన్ని మాదిగ సామాజిక, రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా అభివర్ణించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం పాలైన మాదిగ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నియామకం ద్వారా న్యాయం చేస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి లభించడం మాదిగ జాతికి దక్కిన గౌరవం. ఇది భవిష్యత తరాలకి ప్రేరణను అందించే స్థాయిలో ఉంది. మాదిగ సమాజంలో ఉన్న నాయకత్వ నైపుణ్యాలకు ఇది గుర్తింపుగా నిలుస్తుంది," అని వ్యాఖ్యానించారు.

మాదిగ వర్గాన్ని గౌరవిస్తూ మంత్రి పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఇతర వెనుకబడిన వర్గాలకు కూడా నమ్మకం, ధైర్యం కలిగించే విధంగా ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మాదిగ వర్గానికి ఉద్యోగాలు, విద్య, సంక్షేమ రంగాల్లో మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. తాను కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే కాకుండా, ఒక మాదిగ బిడ్డగా ఈ గౌరవాన్ని ఎంతో గర్వంగా భావిస్తున్నానని కొత్తపల్లి బిక్షపతి స్పష్టం చేశారు.





## ఆరున్నర గంటలు...ఇరవైనాలుగు శుభకార్యాలు

- పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలను చుట్టేసిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి
- ఆలయ విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవాలకు హాజరు
- వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు;**

ఆదివారం ఉదయం సమయం తొమ్మిదిన్నర గంటలు పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం సీత్యా తండాలో అభయఅంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ఠకు హాజరు కార్యక్రమంతో ప్రారంభమైన తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పర్యటన అక్కడ నుంచి నిర్విరమంగా సుమారు ఆరున్నర గంటలపాటు పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో కొనసాగింది. పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన ఆలయ విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. వివాహ వేడుకలకు హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పంచెకట్టు, ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను దీవించారు. ఇలా ఆదివారం రోజంతా ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాలకు హాజరవుతూ బిజీబిజీగా గడిపారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం బికారి తండా, సీత్యా తండా, నాయకన్ గూడెం, పాలేరు, చేగొమ్మ గ్రామాల్లో, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, పైనంపల్లి, గువ్వలగూడెం గ్రామాల్లో, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల, సత్యనారాయణ పురం, కరుణగిరి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెం, ఎఫ్ సీ ఐ గోదాం, ఖానాపురం, బల్లేపల్లి, శ్రీనగర్ కాలనీ, రాపర్తినగర్ , గోపాలపురం, మమత రోడ్ తదితర ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**పుష్పగుచ్ఛాలు...**
**మంగళ హారతులతో ఘనస్వాగతం....**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుంటున్న లబ్ధిదారుల వద్దకు... వివాహ వేడుకలు, ఇతర శుభకార్యక్రమాలు జరుపుకుంటున్న ఇండ్లకు, ఫంక్షన్ హాళ్లకు స్వయంగా మంత్రి పొంగులేటి సతీమణి విచ్చేయడంతో కార్యక్రమ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. పొంగులేటి సతీమణి మాధురి అడుగుపెట్టిన ప్రతీ చోట నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు... మంగళ హారతులు ఇచ్చి, శాలువాలు కప్పి సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# చదువు జీవితాన్ని వెలిగించే దీపం

- గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు
- విశ్రాంత ఉద్యోగుల ప్రోత్సాహం మరువలేనిది
- డి.ఎస్.పి అబ్దుల్లారెహమాన్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా గ్రంథాలయం నందు సీనియర్ సిటిజన్స్ విద్యానగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువ చేసే సాధారణ వేడి , చల్లని , త్రాగునీరు అందించే వాటర్ కూలర్ ను జిల్లా గ్రంథాలయానికి డి.ఎస్.పి ఆర్ఎస్ రెహమాన్ ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చదువు జీవితాలనివెలిగించే చక్కటి దీపం అని, సామాన్య కుటుంబాన్ని సంపన్న కుటుంబంగా తీర్చిదిద్దుతుందని ఆయన అంటూ కష్టపడి, ఇబ్బందులను ఓర్చుకుని మంచిగా చదువుకున్న వారు నేడు ఉన్నత స్థానాల్లో నిలిచారని చెప్పారు. నేటి రోజుల్లో చదువుకునేందుకు ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని, కనీస మౌలిక సదుపాయాలు లేని రోజుల్లో వీధి దీపాలు కిరోసిన్ లాంతర్ల ముందు కూర్చుని చదువులు సాగించారని చెప్పుకొచ్చారు.

విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివిన నాడు లక్ష్యం సహకారం అవుతుంది, కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు వంటివనీ, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తుందని మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమకు వచ్చే నెలవారి పింఛన్లలో మంచి సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రంథాలయాల్లో ఉన్న అవసరాలను గుర్తించి వాటిని సమకూర్చేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బ్రతుకులను బంగారు మయంగా మలుచుకోవాలని, మన ప్రవర్తన ఆధారంగానే జీవితాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల సీనియర్ సిటిజెన్ సభ్యులు ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు, సెక్రటరీ సురేష్ కుమార్ ట్రెజరర్ ధర్మరాజు, కేశవరావు గారు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అద్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి

# మాదిగలకు దక్కిన గౌరవం


### హర్షం వ్యక్తం చేసిన రాజేష్

- అద్లూరికి మంత్రి పదవి మాదిగ జాతికి గర్వకారణం
- మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న సిఎంకు కృతజ్ఞతలు
- తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో నూతన మంత్రివర్గ విస్తరణలో భాగంగా అద్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల మాదిగ సంఘాలలో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాదిగ జాతికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ హర్షం వ్యక్తం చేశారు.

అద్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగ జాతి ముద్దుబిడ్డగా, ప్రజల మద్దతుతో అసెంబ్లీలోకి వచ్చి, ఇప్పుడు మంత్రి పదవిని అలంకరించడాన్ని మాదిగ సామాజిక రాజకీయ చైతన్యానికి విజయంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని మెరుగైన మాదిగ ప్రతినిధిత్వానికి ఇది ప్రాతినిధ్యంగా నిలుస్తుందన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మాదిగ సామాజిక వర్గానికి ఈ నియామకం ద్వారా గౌరవం లభించిందని తెలిపారు.



ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, “అద్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మాదిగ జాతికి ఉన్నత గుర్తింపు. ఇది తర తరాలకు ప్రేరణగా నిలుస్తుంది. మాదిగ సమాజంలో ఉన్న నైపుణ్యం, నైతికత, నాయకత్వ లక్షణాలకు ఇది నిదర్శనం,” అని పేర్కొన్నారు.

ఈ నిర్ణయం తీసుకుని మాదిగ సమాజాన్ని గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం నుంచి మాదిగ వర్గానికి చెందిన ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ మంత్రి పదవిని ఇచ్చిన విధానం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మాదిగ వర్గానికి మరింత న్యాయం చేయాలని, ఉద్యోగాలు, విద్య, సంక్షేమ రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. తాను తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మాత్రమే కాదు, ఒక మాదిగ జర్నలిస్టుగా కూడా ఈ విజయాన్ని గర్వంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.



## నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్, లక్ష్మణ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో నూతన మంత్రివర్గ విస్తరణలో భాగంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అద్లూరి లక్ష్మణ్‌లను వరుసగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివారం మంత్రుల నివాసాల్లో పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేసిన ఆయన, అద్లూరి లక్ష్మణ్‌ను శాలువాతో సత్కరించారు. కొత్త మంత్రిగా రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. మంత్రులిద్దరూ సామాజికంగా వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి ఉన్నత పదవుల వరకు ఎదగడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, గడ్డం విష్ణువర్ధన్‌తో పాటు పలువురు నేతలు, అభిమానులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో మాంట్ ఫోర్ట్ విద్యార్థుల ప్రతిభా

- వోల్క్స్ స్పెల్లింగ్ బీ పోటీలో పలు బహుమతులు అందుకున్న విద్యార్థులు

**ఖాజీపేట్,తెలంగాణ ముచ్చట్లు:**

జూన్ 8న నిర్వహించిన వోల్క్స్ స్పెల్లింగ్ బీ నేషనల్ కాంపిటీషన్ 2025లో (కాజీపేట) ఫాతిమానగర్ చెందిన మాంట్ ఫోర్ట్ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఘన విజయాలను అందుకున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో పాఠశాల విద్యార్థులు మూడు విభాగాల్లో ద్వితీయ మరియు తృతీయ బహుమతులను గెలుచుకొని అందరినీ ఆకట్టుకున్నారు.





మూడో తరగతిలో చదువుతున్న ఎం. చరణ్ క్యాటగిరి 1లో ద్వితీయ బహుమతి, ఆరో తరగతికి చెందిన అంకిత హెల్డర్ క్యాటగిరి-3లో ద్వితీయ బహుమతిని పొందారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని ఆర్. శరయు రెడ్డి క్యాటగిరి-4లో తృతీయ బహుమతి సాధించింది. విజేతలకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు బహుమతులు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేయబడ్డాయి.

విజయోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెవరెండ్ బ్రదర్ జి. విన్సెంట్ రెడ్డి, స్పెల్లింగ్ బీ ఇంచార్జ్ టీచర్ కరిష్మా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. వారు ఈ విజయాన్ని పాఠశాల ఖ్యాతిని పెంచిన ఘనతగా పేర్కొన్నారు.

## ముదిరాజు బిడ్డ వాకిటి శ్రీహరికి మంత్రి పదవి

### హర్షం వ్యక్తం రాయికల్ శ్రీనివాస్

**షాద్‌నగర్, తెలంగాణ ముచ్చట్లు:**

సర్పంచ్ స్థాయిలో ప్రజాసేవను ప్రారంభించి, నేడు రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ముదిరాజ్ సమాజానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభించడం పట్ల రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయికల్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - “బీసీలకు గౌరవం కల్పిస్తూ, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి వాకిటి శ్రీహరిని మంత్రి పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అభినందనీయులు. ఇది ముదిరాజ్ జాతికి దక్కిన గౌరవమే,” అని తెలిపారు.



వాకిటి శ్రీహరి సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, క్రమశిక్షణతో ఎదిగి నేడు రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకరించడాన్ని ఆయన ప్రశంసించారు. “శ్రీహరి కేవలం మంచి నాయకుడే కాక, ముదిరాజ్ సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి. ఆయనకు పదవి లభించడం మనందరికీ గర్వకారణం,” అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున రాయికల్ శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ను హైదరాబాదు రాజ్ భవన్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీహరికి మంత్రి పదవి లభించడం గర్వకారణమన్నారు. రాష్ట్ర



ప్రజల సంక్షేమానికి ఆయన కృషి అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ఫిష్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ దంపతులకు శుభాకాంక్షల వెల్లువ

- ఘనంగా సీతరాంనాయక్ పెళ్లిరోజు వేడుకలు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**


మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్, ఆయన ధర్మపత్నికి పెళ్లిరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, నాయకులు - అన్నివర్గాల నుంచి హార్ధిక శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

ఈ సందర్భంగా డాక్టర్ రూప్ శంకర్ దంపతులు, డాక్టర్ బోజ నాయక్ దంపతులు, అల్లుడు లచ్చిరాం నాయక్ పల్లవి దంపతులు, కుమారులు రాకేష్, రాజేష్, కోడలు తదితర కుటుంబ సభ్యులు స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఇక టెలిఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకులు, బంజారా సంఘాల ప్రముఖులు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నేతలంతా - “ఇలాగే ఇన్ని సంవత్సరాలు ఆనందంగా, ఆయురారోగ్యంగా జీవించాలని, మరెన్నో పెళ్లిరోజులు జరుపుకోవాలని,భవిష్యత్ లో మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల సేవలో మరింత దూరం వెళ్లాలని” కోరుతూ అభినందనలు తెలిపారు.

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వెంకన్న నాయక్, కార్యదర్శి భాస్కర్ నాయక్, జర్నలిస్టులు లావుడియా పల్లవి, రాజు నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. నాయక్, సీనియర్ నాయకుడు జాటోత్ కిషన్ నాయక్, భూక్య శ్రవణ్ కుమార్, అజ్మీర శ్రీరామ్ నాయక్, వీరన్న నాయక్, రామ్ చందర్ నాయక్, జవహర్ లాల్ రాజు నాయక్, గులాబ్ సింగ్, రవినాథ్, మురళి నాయక్, మోహన్ నాయక్, సుమన్ నాయక్ తదితరులు మానసపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# లింగంపల్లి,మల్కాపూర్ బీటీ రోడ్ నిర్మాణంలో నాణ్యతా లోపాలు..

- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ మాలోతు రమేష్ నాయక్ విజ్ఞప్తి

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

జనగామ జిల్లా చిల్పూర్ మండలానికి చెందిన గార్లగడ్డ తండాకు చెందిన మాలోతు రమేష్ నాయక్, సెంట్రల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు.

ఐటిడీఏ నిధుల ద్వారా లింగంపల్లి గ్రామం నుంచి వయా పల్లె - మల్కాపూర్ వరకు రూ.3.86 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్ పూర్తిగా నాణ్యతా లోపాలతో నిర్మించబడిందని ఆయన ఆరోపించారు. ఈ రోడ్ కేవలం ఏడాదిలోపే గుంతలుగా మారిందని, చిప్పలు పూర్తిగా విరిగిపోయాయని తెలిపారు.

ఈ పనుల్లో ఐటిడీఏ ఏఈ పుల్లయ్య, డీఈ ప్రశాంత్‌లు కాంట్రాక్టర్ మామిడి రవికి సహకరించి నిబంధనలకి విరుద్ధంగా నాణ్యతలేని రోడ్ నిర్మాణానికి అవకాశం కల్పించారని



ఆరోపించారు. కాంట్రాక్టర్ రాజారావు పై కూడా మాలోతు రమేష్‌నాయక్ ఆక్షేపించారు. ప్రభుత్వ నిధులను విచ్చలవిడిగా వృథా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత కాంట్రాక్టర్ లైసెన్స్‌ను రద్దు చేయాలని, భవిష్యత్‌లో ఇలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్టీ కమిషన్‌ను కోరారు.



## క్రిస్టియన్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, తెలంగాణ ముచ్చట్లు:**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన క్రిస్టియన్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. ఆదివారం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాలనీలో ఇంటింటి తిరుగుతూ ప్రజలతో మాట్లాడి సమస్యలు స్వయంగా తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో పౌర సౌకర్యాల కొరత, డ్రైనేజీ, రహదారి సమస్యలు తదితర అంశాలను త్వరగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ నాయకులు అగ్గనూర్ బస్వం, శ్రీకాంత్ రెడ్డి, కొప్పునూరి ప్రవణ్, బచ్చలి నరేష్, రవితేజ, మాధు, వన్నాడా వెంకటేష్ గౌడ్, మురళీమోహన్ (అప్పి), ముబారక్ అలీ ఖాన్, మంగ మధు, మనీష్, దిలీప్, అర్జున్ లక్సన్, శ్రీను, మహబూబ్, కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

# తాత మనసు... మనవరాలికి కవితగా

## పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రేమపూర్వక అక్షరాల కబుర్లు



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:** ఆదివారం తన మనవరాలు పల్లా ఆద్య క్రెడల్ సెరెమనీ సందర్భంగా, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హృదయం ఆనందంలో తేలిపోయింది. తన చిన్నారి మనవరాలిని ఒళ్లో కూర్చోబెట్టుకుని ఆడిస్తూ, మొహాన్ని తిలకిస్తూ మురిసిపోతున్న ఆయన హృదయం... ఒక్కొక్క క్షణాన్ని సాహిత్య సుగంధంగా మలచుకుంటోంది. ఈ సంతోషకర సమయంలో, తాతయ్యగా కలిగిన ఆనందాన్ని, ఆశీర్వాదాన్ని ప్రేమగా గీసిన అక్షరాలుగా మలిచి... తన మనవరాలైన పల్లా ఆద్యకి సమర్పిస్తున్న హృదయ కవిత ఇది.

**పల్లా ఆద్యకి తాతయ్య - నాన్నమ్మ ఆశీర్వాదాలు**

ముద్దుగుమ్మా ఆద్యా...
నీ జననం మా జీవితాల్లో వెలుగు పుట్టించింది.
నీ చిరునవ్వులు మా ఇంటిని సంతోషాల తోరణంగా మార్చాయి.
నీ ముద్దు చేతులు మా కలల కిరణాలు పట్టుకున్నాయి.
నీ ప్రతి అడుగు మాకు ఆశల పల్లకిలో ఓ పండుగే!
ఈ క్రెడల్ సెరెమెనీ సందర్భంగా...
నీ జీవితం చిగురించడం కాదు,
పూల వనంలా పరిమళించాలి, పక్షుల పాటలా మురిపించాలి.
ఆరోగ్యం నీకు ఆయుష్షు కావాలి,
ఆనందం నీ పాదాల చెంత నిలచి ఉండాలి.
తాతయ్య ఆశీస్సులు నీకు కడమల వలయాల్లా కలిసిపోవాలి,
నాన్నమ్మ ప్రేమ నీకు నీడగా ఉండాలి.
నీ తల్లిదండ్రులకు గర్వకారణంగా పరిపక్వం చెందాలి.
సంపదల కోసం పరిగెత్తే లోకంలో...
నీవు ప్రేమను సంపాదించాలనే ఆశతో ఉన్నాం.



ప్రేమతో...
తాతయ్య: పల్లా రాజేశ్వర్ రెడ్డి
నాన్నమ్మ: నీలిమ

# లాటిన్ అమెరికా యోధుడు జోస్ ముజికా

ఉరుగ్వే మాజీ అధ్యక్షుడు జోస్ 'పెపె' ముజికా 89వ ఏట 2025 మే 13న మరణించారు. అతడి జీవిత సహచరి, ఉద్యమ సహచరి లూసియా టొపోలన్స్కీ గతంలో గెరిల్లా యోధురాలు, సెనేటర్ కూడా. ఒక గెరిల్లా యోధుడి నుండి దేశాధ్యక్షుడి దాకా కొనసాగిన ముజికా జీవనయానం చాలా ప్రత్యేకమైనది. ఏండ్ల తరబడి ఒంటరిగా ఖైదు జీవితాన్ని అనుభవిం చాడు. ఆ తర్వాత ప్రజల హృదయాలను గెలుచుకున్న నేతగా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాడు. ఉరుగ్వేలోని మాంటెవిడియో లో ముజికా 1935 మే 20న జన్మించాడు. వాళ్లది ఒక మధ్యతరగతి కుటుంబం. ఎనిమిదేళ్ళకే తండ్రిని పోగొట్టుకున్నాడు ముజికా. దాంతో తన పొట్ట పోసుకోడానికి అన్ని రకాల పనులనూ చేయాల్సి వచ్చింది. రొట్టెలు ఇళ్ళకు సరఫరా చేయడం నుంచి పువ్వులు అమ్మడం వరకూ రకరకాల పనులు చేశాడు. యుక్తవయస్సు వచ్చాక కొద్దికాలం పాటు మధ్యేవాదమితవాద పార్టీ అయిన నేషనల్ పార్టీలో పని చేశాడు. ఆ పార్టీ రాజకీయాల పట్ల విముఖత ఏర్పడి ప్రత్యామ్నాయ రాజకీయాల అన్వేషణలో పడ్డాడు. 1959లో జరిగిన క్యూబన్ విప్లవం ముజికాను ఎంతో ఉత్తేజితుడిని చేసింది. 1962లో తన 27వయేటా ఇతరులతో కలిసి ముజికా నేషనల్ లిబరేషన్ మూవ్‌మెంట్ (ఎం.ఎల్.ఎన్‌టి) అనే సంస్థను స్థాపించాడు. అది ఒక గెరిల్లా ఉద్యమం. ఉరుగ్వేలోని నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడమే దాని లక్ష్యం. తన విప్లవ జీవిత కాలంలో ముజికా నాలుగుసార్లు పట్టుబడ్డాడు. ఆరుసార్లు తూటాలు శరీరంలోంచి దూసుకు పోయినా బతికాడు. జైలు నుండి రెండు సార్లు తప్పించు కున్నాడు. దీర్ఘకాలం క్రూరమైన నిర్బంధాన్ని తట్టుకున్నాడు. ఉరుగ్వేలోని సైనిక నియంతృత్వ పాలనలో అతడిని దారుణంగా చిత్రహింసలు పెట్టారు. తన పద్నాలుగేండ్ల జైలు జీవితంలో పదేండ్ల పాటు ఒక లోతైన నూతిలో ఒక్కడే నిర్బంధించబడ్డాడు. 1985లో సైనిక పాలన అంతం కావడంతో గెరిల్లా యోధులం దరికీ క్షమాభిక్ష లభించింది. దాంతో ముజికా బయటపడ్డాడు. విడుదల అనంతరం ముజికా సాయుధ పోరాట మార్గాన్ని విడనాడాడు. ప్రజాతంత్ర రాజకీయాలవైపు మొగ్గు చూపాడు. మూవ్‌మెంట్ ఆఫ్ పాపులర్ పార్టిసిపేషన్ (ఎం.పి.పి) అనే పార్టీని ఇతరులతో కలిసి స్థాపించాడు. అది ఒక విశాల ప్రాతిపదికన ఏర్పడ్డ వామపక్ష సంఘటన. 1994లో ముజికా ఛాంబర్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రజాప్రతినిధుల సభ)కు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత సెనేట్‌కు ఎన్నుకోబడ్డాడు. పార్లమెంటులో అతడు ఒక సూత్రబద్ధమైన నాయకుడిగా నిజాయితీగా, నిరాడంబరంగా జీవించే నేతగా గౌరవాన్ని పొందాడు. 2009లో ముజికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తనకు కేటాయించిన అధ్యక్ష భవనంలో ఉండడానికి తిరస్కరించి దేశ రాజధాని మాంటెవిడియో శివార్లలో తనకున్న చిన్న రేకుల షెడ్డు ఇంటిలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు. అధ్యక్షుడిగా తనకు వచ్చే జీతంలో తొంభైశాతం వరకూ దానంగా ఇచ్చేవాడు. ''రాజకీయ వేత్తలు తమ ప్రజల మాదిరిగా జీవించాలే తప్ప ప్రత్యేక స్థాయి గల కొద్ది మందిలా ఉండకూడదు'' అని చెప్పేవాడు. 201015 మధ్య అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ఉరుగ్వేను మార్చడానికి ముజికా ఎన్నో చర్యలు చేపట్టాడు. క్రమం తప్పకుండా వేతనాలను పెంచాడు. పేదరికంలో ఉన్న జనాభా సగానికి పైగా దాన్నుంచి బయటపడ్డారు. పేదరికపు రేటు ఏడు శాతానికి తగ్గింది. నిరుద్యోగం గణనీయంగా తగ్గింది. జీడీపీ సుమారు 5.4 శాతం పెరిగింది. అబార్షన్‌ను చట్టబద్ధం చేయాలన్న దీర్ఘకాలిక డిమాండ్‌ను ఆమోదించి చట్టం చేశాడు. మరిజువానాపై ప్రభుత్వ నియంత్రణ అమలు చేసి మాదక ద్రవ్య వ్యాపారులకు కళ్లెం వేశాడు. నయా ఉదారవాదం చెప్పే నియమాలకు కట్టు



బడకుండా ముజికా తన విధానాలను అమలు చేశాడు. నయా ఉదారవాదానికి, అది పెంచి పోషించే వినిమయ తత్వానికి ముజికా బద్ధ వ్యతిరేకి. ''ఇంకా ఇంకా ఎక్కువ సంపాదించాలనుకున్న వారే నిజమైన పేదవాళ్లు'' అని ముజికా ప్రకటించాడు. పర్యావరణ పరిరక్షణకు, పర్యావరణ హిత అభివృద్ధికి ముజికా కట్టుబడి వ్యవహరించాడు. నేడు ఉరుగ్వే ప్రపంచంలోనే పర్యావరణానికి అత్యంత అంకితభావంతో కట్టుబడిన దేశంగా ఉంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 98 శాతం బయోమాస్ నుండి, గాలి నుండి, సూర్యుడి నుండి వస్తుంది.

ఉరుగ్వే చట్టాల ప్రకారం ఒకసారి అధ్యక్షుడైనవాడు వరుసగా రెండు సార్లు ఆ పదవిలో ఉండకూడదు. ఆ నిబంధనను అనుసరించి ముజికా పదవి నుండి వైదొలగాడు. ఐతే, ఆ సమయానికి 60 శాతం ప్రజానీకం ముజికా విధానాలకు ఆమోద ముద్ర వేశారు. ముజికా 2020 వరకూ సెనేటర్‌గా కొనసాగాడు. జీవితాంతమూ అతడు లాటిన్ అమెరికా ఐక్యతనే కోరుకున్నాడు. లాటిన్ అమెరికా ఖండంలోని తక్కిన వామపక్ష, అభ్యుదయ వాదులందరికీ ముజికా స్ఫూర్తినిచ్చాడు. 2024లో ముజికాకు అన్నవాహిక వద్ద క్యాన్సర్ సోకినట్టు నిర్ధారించారు. తన అనారోగ్యాన్ని లెక్క చేయకుండా ముజికా 2024 ఎన్నికల్లో తమ అభ్యర్ధి యమాందు ఒర్సి గెలుపు కోసం ప్రచారం చేశాడు. జనవరి 2025లో ముజికా ఇక తనకు వైద్యం వద్దని తిరస్కరించాడు. ''ఒక సైనికుడు ఎప్పుడో ఒకప్పుడు విశ్రాంతి తీసుకోవాలి'' అన్నాడు. ముజికా మరణం లాటిన్ అమెరికాలోను, ప్రపంచ ప్రజల్లోను విషాదాన్ని నింపింది. పేదలకు, శ్రామిక వర్గానికి అనుకూలంగా ఉండే రాజకీయాల సమున్నత వారసత్వాన్ని ముజికా మనకి వదలి వెళ్ళాడు. అతడి నిరాడంబరత, ప్రజలతో మమేకం కావడం, అవినీతికి అతీతంగా ఉండడం, న్యాయానికి అచంచలంగా కట్టుబడి వ్యవహరించడం ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్‌బామ్ ''ముజికా లాటిన్ అమెరికాకు, యావత్ ప్రపంచానికి కూడా ఒక గొప్ప ఉదాహరణ'' అన్నారు. చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ ''ఇప్పటికన్నా ఇంకా మెరుగుగా చేయవచ్చునన్న తీరని దాహాన్ని మాకు మీరు మిగిల్చి వెళ్లారు. గుండె కొట్టుకుంటున్నంత వరకూ, ప్రపంచంలో అన్యాయం ఉన్నంత వరకూ పోరాటం చేయడం కన్నా గొప్ప పని ఇంకొకటి లేదని మీరు చాటి చెప్పారు'' అన్నారు.

లాటిన్ అమెరికా నేడు అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. ''ఇప్పటికి చేసినదానికన్నా ఇంకా మెరుగ్గా చేయవచ్చు''నని ముజికా చెప్పినదాన్ని ఆచరించడం పెద్ద సవాలుగా మారింది. గేబ్రియల్ బోరిక్ ప్రభుత్వం చిలీలో చాలా ఎక్కువ అంచనాలతో గెలుపొందింది. కాని ఇప్పుడా ప్రభుత్వం సంక్షోభంలో ఉంది. ప్రజా తీర్పుకు అనుగుణంగా బోరిక్ వ్యవహరించడం లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. రాజ్యాంగ సభ ఒక అభ్యుదయకర రాజ్యాంగాన్ని తయారుచేసింది. కాని దానిని జాతీయ రెఫరెండంలో ప్రజలు తిరస్కరించారు. రెండవ మారు తయారౌచేతున్న ముసాయిదా రాజ్యాంగం పట్ల ప్రజలకు ఏమంత విశ్వాసం కలగడం లేదు. బొలీవియా లోని మూవ్‌మెంట్ ఫర్ సోషలిజం (ఎం.ఎఫ్.ఎస్) లో చీలికలు ఏర్పడ్డాయి. మాజీ దేశాధ్యక్షుడు ఇవో మొరేల్స్‌ను ప్రస్తుత అధ్యక్షుడు లూయిస్ ఆర్సె పక్కనబెట్టాడు. ఆగస్టులో అధ్యక్ష స్థానానికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎం.ఎఫ్.ఎస్ తన అభ్యర్ధిగా ఎడ్వర్డో దెల్ కాస్టిలోను నిలబెట్టింది. మొరేల్స్ దీనిని సవాలు చేస్తూ నామినేషన్ వేయడానికి తయారౌతున్నాడు, కాని రాజ్యాంగం రెండు సార్లు కన్నా ఎక్కువగా అధ్యక్ష పదవిని చేపట్టకూడదని నిబంధన విధించింది. ఐనా మొరేల్స్ దీన్ని కూడా ధిక్కరిస్తూ స్థానిక ఆదివాసీలను పెద్దఎత్తున సమీకరించి దేశ రాజధానిలో ప్రదర్శన నిర్వహించాడు. దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. బాష్ప వాయువు సైతం ప్రయోగించారు. బొలీవియాలోని వామపక్ష శక్తులు ఇలా చీలిపోవడం తీవ్ర నష్టానికి దారి తీయవచ్చు. ఈక్వెడార్‌లో ఏప్రిల్ 14న జరిగిన ఎన్నికలలో సిటిజెన్ రివల్యూషన్ అభ్యర్ధి లూయిసా గొంజాలెజ్ గెలుపు ఖాయమని అందరూ భావించారు. ఎగ్జిట్ పోల్స్ కూడా ఆమెదే గెలుపు అని ప్రకటించాయి. కాని అధికార వ్యవస్థలన్నింటినీ దుర్వినియోగం చేసి మితవాద అభ్యర్ధి డేనియల్ నోబోవా గెలిచినట్టు ప్రకటించారు. అక్కడ వామపక్ష శక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. బ్రెజిల్‌లో మితవాద శక్తులు పుంజుకుంటున్నాయి. పచ్చి మితవాది అయిన జైర్ బోల్సనారో ఇప్పటికే ఒకసారి అధ్యక్ష పదవిని నిర్వహించాడు. అక్కడి రాజకీయ పరిస్థితుల్ని బలంగా ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అర్జెంటినాలో మరో మితవాది అయిన జేవియర్ మిలేయా నాయకత్వంలో ప్రభుత్వం నడుస్తోంది. ముజికా కాలంలో లాటిన్ అమెరికాలో పలు దేశాల్లో వామపక్ష శక్తుల నాయకత్వంలో ప్రభుత్వాలు నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అయితే, అంతా అయిపోయిందనుకోడానికి లేదు. కొలంబియా చరిత్రలో మొట్టమొదటిసారి ఒక వామపక్ష అధ్యక్షుడు ఎన్నికయ్యాడు. మెక్సికోలో, హొండురస్‌లో కూడా వామపక్షవాదులే దేశాధ్యక్షులుగా ఉన్నారు. వీరుగాక వెనిజులాలో మదురో మళ్లీ ఘన విజయం సాధించాడు. తక్కిన దేశాల్లో సిసలైన వామపక్ష శక్తులు పట్టుదలగా ప్రజల్ని సమీకరించి పోరాడుతున్నాయి. అర్జెంటినాలోని శ్రామికవర్గం సాగిస్తున్న పోరాటం ప్రశంసనీయం. ఈ మొత్తం అల్లకల్లోల పరిస్థితిలో కూడా క్యూబా ఒక ఆశాకిరణంలా నిలిచివుంది. ఎన్ని తీవ్ర సవాళ్లు ఉన్నా, ట్రంప్ ప్రభుత్వం పగబట్టినట్టు వ్యవహరిస్తున్నా, విద్యుత్తు, ఇంధనం, ఆహారం, ఔషధాలు వంటి నిత్యావసరాల సరఫరా సైతం చాలా చిక్కుల్లోపడ్డా, క్యూబా మాత్రం సోషలిజానికే కట్టుబడి వ్యవహరిస్తోంది. క్యూబన్ కమ్యూనిస్ట్ పార్టీ, క్యూబన్ ప్రభుత్వం ప్రజల్ని అంటిపెట్టుకునే వుంటూ సమిష్టిగా ప్రతికూలతలను ఎదుర్కొంటోంది. ఇన్ని కష్టాల నడుమ కూడా క్యూబా తన అంతర్జాతీయతను ప్రదర్శిస్తూ తన వైద్య సేవలను ఇతర దేశాలకు అందిస్తోంది. క్యూబాకు, పోరాడుతున్న లాటిన్ అమెరికా వామపక్ష శక్తులకు విజయం చేకూరాలని ఆశిస్తూ మన సంఘీభావాన్ని తెలుపుదాం.

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి



మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. జీవులు ద్భవించింది, పరిణ మించింది నీటి ఆధారంగానే. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు, భూమిలో 70 శాతం మహా సముద్రాలు ఉన్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97 శాతం మహా సముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చు కోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహా సముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరము లో 7080 శాతము నీరే ఉంటుంది . సముద్ర సంపదను తన ఆర్ధిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారము ప్రపంచ జనాభా లో 25% సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు ... ఏప్రాణీ బ్రతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానము చేపలదే. తరువాత తాబేళు , తిమింగళాలు, సీల్సు, మున్నగు నవి. సముద్ర తీరాన్ని ఆధారముగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకము. ఇవి కాక కోరల్స్, మత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్ధము లేదు. ఆ వైద్యపరంగా వాడుతారు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి ఏటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. 1992 లో బ్రెజిల్ లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భముగా సముద్రాలమీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్ లును మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005 లో వచ్చిన సునామీ %ా%.. అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరము ఉందని తీర్మానించు కున్నారు. 2008 లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభ మైంది. నాటి నుండి ప్రతియేటా జూన్ 08 న " సముద్ర/ సాగర దినోత్సవం" గా జరుపు కుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం" మహా సముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతను అర్ధం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలు గా విభజించారు. ఐదు మహా సముద్రాలతో కలిసి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించ వచ్చును. వీటిలో అట్లాంటిక్ లో అత్యధికంగా 40, ఫసిఫిక్ లో 33, ఆర్కిటిక్ లో 17, అంటార్కిటిక్ లో 11, హిందూమహా సముద్రములో 9 ఉ న్నాయి. భూగోళము మీద మూడిరట రెండు వంతులు మేర సముద్రము ఆవరించి వుంది. విస్తారమైన ఉప్పునీటి భాగాన్నే సముద్ర మంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు మొదలగు మత్స్య సంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూల ముగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడం వలనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలును సముద్ర గర్భము నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీ లో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80% ప్రజలకు మరియు సమాజానికి అంతర్జా తీయ షిప్పింగ్ ఉపయోగ పడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యేక లక్షణం నిరంతర చలనం. సముద్ర జలాలు ఒక్క క్షణము కూడా నిలకడగా ఉండవు. నిరంతరం ఏర్పడే అలలు అంతు చిక్కని లోతు సముద్ర జలాల ప్రత్యేకతలు. సూర్య చంద్రుల ఆకర్షణ శక్తి వల్ల సముద్రపు నీరు పైకి లేస్తుంది. అలా లేచిన నీటిని భూమి ఆకర్షణ శక్తి తనవైపు ఆకర్షిస్తుంది. అందువల్ల ఆ నీరు క్రమంగా ఒక అల రూపంలో సముద్రతీరం వైపు సాగుతూ వస్తుంది. సముద్రాలు, మహా సముద్రాలు, చిన్న నీటి వస్తువులు భూమిపై జీవనానికి ఆధారం. అవి లేకుండా ఆధునిక నాగరికత అసాధ్యం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉ ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి, సైనిక జలాంత ర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పని ఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతో పాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడి ఉంటుంది. ఉదాహరణకు, ఇంధనం. అదనంగా, వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధి చేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాల నుండి మురుగు నీరు మరియు చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాల లోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు మరియు ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. నీటి వనరులను నీటిని పొంద టానికి మాత్రమే కాకుండా, రవాణా, పారిశ్రామిక మరియు వైద్య ప్రయో జనాల కోసం కూడా ఉపయోగ పడుతుంది. భూమి యొక్క నీటి వనరులను ఉపయోగించే ప్రక్రియలో, చాలా హాని కలుగు తున్నది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. ఏదైనా సముద్రా నికి కాలుష్యానికి ప్రత్యేకమైన, స్థిరమైన మూలం ప్రవహించే నదులు. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా, మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్ధాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్య తీవ్రంగా ఉంది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. అలాగే, కొన్ని జాతుల చేపలు (ప్రధానంగా ట్యూనా చేపల కుటుంబం నుండి) క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నాయి, ఎందుకంటే అవి యూ. ఎన్. గణాంకాల ప్రకారం 90% వద్ద పట్టుబడు తున్నాయి. సముద్ర జలం వల్ల లబ్దిపొందు తూన్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించు కోవడంలేదు. తన చర్యల వల్ల కాలుష్యము అధికమై భూతాపము పెరిగి ధృవాల లోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టము పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

# షుగర్ సమస్యతో బాధపడుతున్నారా?

డబ్ల్యూహెచ్ఓ అంచనా ప్రకారం, షుగర్ వ్యాధి భవిష్యత్తులో మరణాలకు 7వ ప్రధాన కారణం కాగలదు. దీన్ని నియంత్రించకపోతే, మూత్రపిండాల వైఫల్యం, అధిక బరువు, తక్కువ సమయంలో తీవ్ర అలసట, పక్షవాతం వంటి సమస్యలు ప్రాణానికే ప్రమాదం. చక్కెర జబ్బుకు పూర్తి చికిత్స లేదు. కానీ, మందులు వాడటం, వ్యాయామం చేయడం, యోగా చేయడం ద్వారా దీనిని అదుపులో ఉంచవచ్చు. అంతేకాదు, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే కొన్ని అద్భుతమైన మూలికలు ఉన్నాయి. ఇవి ఇన్సులిన్‌కు ప్రత్యామ్నాయంగా పని చేస్తాయి. దీనికి గుడుచి అని కూడా పేరు. ఇది చేదు రుచి కలిగి ఉంటుంది. తిప్పతీగ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఆస్తమా, జలుబు, రక్తహీనత, కామెర్లు వంటి అనేక వ్యాధులకు అమృతంలా పని చేస్తుంది. దీనిలో ఉండే హైపర్ గ్లైసెమిక్ వ్యతిరేక లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఉసిరికాయ: ఆరోగ్యానికి చాలా మంచిది. చక్కెర జబ్బును నియంత్రించడంలో ఉసిరి సహాయపడుతుంది. ఉసిరిలో క్రోమియం అనే ఖనిజం ఉంటుంది. ఇది కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియకు సహాయపడటమే కాకుండా, శరీరాన్ని ఇన్సులిన్‌కు మరింత సున్నితంగా మారుస్తుంది. చక్కర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి సురక్షితమైన మార్గం. పసుపు: చక్కెర జబ్బును నియంత్రించడంలో పసుపు సహాయపడుతుంది. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది గ్లైసీమియాను తగ్గిస్తుంది. ఇందుకోసం, చక్కెర జబ్బు ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం అల్పాహారంతో పాటు పసుపు పాలు తాగాలి. మునగ ఆకులు : మునగ ఆకులలో క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రక్త చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. మునగ ఆకులలో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం శరీరం చక్కెరను మెరుగ్గా ప్రాసెస్ చేయడంలో సహాయపడటమే కాకుండా, ఇన్సులిన్‌ను ప్రభావితం చేస్తుంది.




త్రికటు: ఇది మిరియాలు, పిప్పళ్ళు, పొడి అల్లం అనే మూడు మూలికలను సమాన నిష్పత్తిలో కలిపి తయారు చేస్తారు. ఈ మసాలా దినుసులలో చక్కెర జబ్బు వ్యతిరేక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీవక్రియను కూడా మెరుగుపరుస్తాయి. త్రికటు చూర్ణం చక్కెర జబ్బుకు, ముఖ్యంగా టైప్ 2 జబ్బుకు ప్రయోజనకరం. త్రికటును గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల కడుపు ఆరోగ్యం బాగుంటుంది. రక్త చక్కెర నియంత్రణలో ఉంటుంది. మంచి ప్రయోజనాల కోసం, త్రికటును గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు రెండు సార్లు ఉదయం ఖాళీ కడుపుతో, రాత్రి పడుకునే ముందు తాగాలి. వేప: వేప ఒక ఔషధ వృక్షం. పాము విషం, చక్కెర జబ్బు నివారణతో సహా అనేక వ్యాధులలో దీని ఔషధ గుణాలు ప్రయోజనకరం. వేపలో రక్త చక్కెరను నియంత్రించడంలో సహాయపడే యాంటీహైపర్ గ్లైసెమిక్ లక్షణాలు ఉన్నాయి. మణిష్ఠ: ఇది మణిత్ అనే మొక్క వేరు. ఇది వైరస్ వ్యతిరేక, క్యాన్సర్ వ్యతిరేక, వాపు వ్యతిరేక లక్షణాలను కలిగి ఉంది. మణిష్ఠను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, చక్కెర జబ్బు, బరువు తగ్గడం, క్యాన్సర్ వంటివి నయం కావడానికి సహాయపడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మణిష్ఠలో చక్కెర జబ్బు వ్యతిరేక లక్షణాలు ఉన్నాయి. ఇవి రక్త చక్కెరను తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటాయి. దీనితో పాటు, మణిష్ఠ ట్రైగ్లిజరైడ్, సీరం కొలెస్ట్రాల్‌ను కూడా నియంత్రిస్తుంది. ఇది చక్కెర జబ్బును తగ్గించడంలో సహాయపడుతుంది.
బెల్ పత్రి (మారేడు): మారేడు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, రిబోఫ్లేవిన్, కాల్షియం, పొటాషియం, ఫైబర్, విటమిన్ బి1, బి6, బి12 వంటి ముఖ్యమైన పదార్థాలు ఉన్నాయి. ఇవి అనేక రకాల వ్యాధులకు అద్భుత ఔషధం. ఇది తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల రక్త చక్కెరను నియంత్రిస్తుంది. అశ్వగంధ: అశ్వగంధ చక్కెర జబ్బు ఉన్నవారికి ఇన్సులిన్ ఉత్పత్తిని, ఇన్సులిన్ సున్నితత్వాన్ని ప్రభావితం చేయడం ద్వారా సహాయపడుతుంది. అశ్వగంధ రసం రక్త ప్రవాహంలో ఇన్సులిన్ స్రావాన్ని ప్రేరేపించడమే కాకుండా, చక్కెర స్థాయిలను కూడా తగ్గిస్తుంది. ఇది టైప్ 2 చక్కెర జబ్బు ఉన్నవారికి చాలా ప్రయోజనకరం. త్రిఫల: త్రిఫల అనేది మూడు పండ్లు లేదా మూలికలను సమాన నిష్పత్తిలో కలిపి తయారు చేసేది. ఇది ఉసిరి, బహేడ, హరాత్ కలయిక. బరువు తగ్గడం నుండి చక్కెర జబ్బు వరకు అనేక వ్యాధులకు ఇది సహాయకారి. త్రిఫల, మణిష్ఠ, గోక్షుర కాలేయం, మూత్రపిండాలకు అద్భుతమైన డిటాక్సిఫైయింగ్ మూలికలు. దాల్చినచెక్క: దాల్చినచెక్క ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచడం ద్వారా రక్త చక్కెరను తగ్గించడంలో, కణాలలోకి గ్లూకోజ్‌ను తరలించడంలో ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా చేయడంలో ఇది సహాయపడుతుంది.



## నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!

ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది. అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు. చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది. చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది. అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.




## సాయంత్రం 6 గంటలలోపు డిన్నర్ చేయడం వల్ల ఇన్ని లాభాలా..?

సినిమా హీరోయిన్లు, కొంతమంది సెలబ్రిటీలు సాయంత్రం 6 లోపే డిన్నర్ పూర్తి చేస్తారట. ఇలా త్వరగా డిన్నర్ పూర్తి చేయడం వల్ల తాము మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నట్లు వారే స్వయంగా వెల్లడిరచిన సందర్భాలు కూడా అనేకం వార్తాల్లో వింటూ ఉంటాం.. అయితే, నిజంగానే సాయంత్రం 6గంటల లోపుగా డిన్నర్ పూర్తి చేయటం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయి..?ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం.. సాయంత్రం 6 లేదా 7 గంటలలోపు డిన్నర్ ముగించేవారు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటారని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే రాత్రి 6 గంటలలోపు రాత్రి భోజనం ముగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సాయంత్రం 6 లోపు భోజనం చేయడం వల్ల పడుకునే లోపే ఆహారం పూర్తిగా జీర్ణం అవుతుంది. దీని వల్ల అజీర్తి, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలు రావు. బరువు తగ్గేందుకురాత్రిపూట త్వరగా భోజనం చేయడం వల్ల కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. అదే లేటుగా తింటే కొవ్వు పేరుకుపోతుంది. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది.నిద్రరాత్రిపూట త్వరగా భోజనం చేయడం వల్ల జీర్ణ వ్యవస్థపై భారం పడదు. దీని వల్ల శరీరానికి కావాల్సిన విశ్రాంతి లభిస్తుంది. దీంతో నిద్ర బాగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది. షుగర్ కంట్రోల్‌సాయంత్రం పూట త్వరగా డిన్నర్ చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంరాత్రిపూట తొందరగా తినడం వల్ల గుండె ఆరోగ్యంగా మారుతుంది. లేటుగా తింటే బీపీ, కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరుగుతాయి. ఇవి గుండె జబ్బులకు కారణం అవుతాయి. యాసిడ్ రిఫ్లెక్స్‌పడుకునే ముందు తినడం వల్ల ఫుడ్ సరిగా జీర్ణం అవ్వదు. దీంతో యాసిడ్ రిఫ్లెక్స్, గుండెలో మంట వంటి సమస్యలు వస్తాయి. 6లోపు డిన్నర్ చేస్తే ఈ సమస్యలు రావు. ఆకలి కంట్రోల్‌రాత్రిపూట త్వరగా తినడం వల్ల అతిగా తినడం కంట్రోల్ అవుతుంది. ఫుడ్ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో ఓవరాల్ హెల్త్ మెరుగుపడుతుంది. మానసిక ఆరోగ్యంరాత్రిపూట త్వరగా తినడం వల్ల బాగా నిద్రపడుతుంది. దీని వల్ల శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఒత్తిడి తగ్గుతుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉండొచ్చు.



## సపోటా ఇలా తింటే నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..!

ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు- నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. సపోటా ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. కంటి ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. సపోటా పండ్లలోని విటమిన్ ఎ, సి కంటికి మేలు చేస్తాయి. మంచి దృష్టిని రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని విష వ్యర్థాలను తొలగించి గుండెను రక్షించడంలో ఇది మేలు చేస్తుంది. శక్తిని ఇస్తుంది. రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది. జీర్ణ ఆరోగ్యానికి కూడా తోడ్పడుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. సపోటాలో ఫైబర్, విటమిన్ బితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ వంటి వ్యాధులను నివారిస్తాయి. సపోటాలలో సుక్రోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. పని చేసి అలసిపోయిన వారు ఈ పండ్లను తింటే ఫుల్ ఎనర్జీ వస్తుంది. సపోటా రెగ్యులర్‌గా తినడం వల్ల చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. సపోటా స్ట్రెస్‌ను కూడా సమర్థవంతంగా పనిచేస్తుంది. పోటాలో వుండే యాంటీఆక్సిడెంట్లు, టానిన్లు వాపు- నొప్పిని తగ్గించడంలో



సహాయపడతాయి. సపోటాలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. సపోటా నేరుగా తినవచ్చు లేదా జ్యూస్ కూడా తీసుకోవచ్చు. ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు సపోటాలో ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి.

## సన్నగా స్లిమ్ అవ్వాలనుకుంటున్నారా..?

బరువు తగ్గే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించడం వల్లనే మంచి ఫలితాలు పొందగలుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజు తప్పకుండా ఫైబర్ అతిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునేవారు తప్పకుండా కొన్ని రకాల డ్రిరక్స్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
స్పీడ్ గా బరువు తగ్గి సన్నగా స్లిమ్ అవ్వాలనుకుంటున్నారా..? రోజూ నిమ్మరసం ఇలా కలిపి తీసుకుంటే వారాల్లోనే కేజీల బరువు తగ్గుతారు..! బరువు తగ్గడం అనేది కష్టంతో కూడుకున్న పని.. అయినప్పటికీ, కొన్ని ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులతో ఎంతో సింపుల్గా వెయిట్ లాస్ అవ్వచ్చు అంటున్నారు నిపుణులు. బరువు తగ్గే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించడం వల్లనే మంచి ఫలితాలు పొందగలుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజు తప్పకుండా ఫైబర్ అతిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునేవారు తప్పకుండా కొన్ని రకాల డ్రిరక్స్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.బరువు తగ్గాలని ప్రయత్నించే ప్రతిరోజూ ఉదయాన్నే నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు



చెబుతున్నారు. నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా తగ్గిపోతాయి. ఇలా ప్రతిరోజు ఈ నీటిని తాగడం వల్ల ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులైన దరిచేరమని కొంతమంది ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పరగడుపున ఒక నిమ్మకాయ రసం గ్లాసుడు నీళ్లలో కలుపుకుని కొంచెం తేనె వేసుకుని తాగడం వల్ల అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి మేలు చేస్తుంది. క్రమంగా ఈ అలవాటు మీ బరువును కంట్రోల్ చేస్తుంది. త్వరలోనే బరువు తగ్గుతారు. ఈ అలవాటు వల్ల రోజంతా ఉత్సాహంగా చలాకీగా ఉంటుంది. నిమ్మకాయ వల్ల నోటి అరుచి, పైత్యం తగ్గుతాయి. ప్రతిరోజు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో ఉన్న అధిక వేడి సైతం దూరం చేస్తుంది.

## రోజూ గుప్పెడు తింటే వారంలో మ్యాజిక్ చూస్తారు..

బ్లూ బెర్రీలు.. బెర్రీ జాతికి చెందిన ఈ పండ్లు చూసేందుకు ద్రాక్షలా చిన్నగా ఉండి.. తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. పుష్కలమైన పోషకాలు నిండి ఉన్నందున వీటిని పోషకాలకు పవర్ హౌస్ అని కూడా చెబుతుంటారు. వీటిని ఎక్కువగా స్మూథీల్లో వేసుకొని తీసుకుంటారు. క్రమం తప్పకుండా వారం రోజుల పాటు ఈ బ్లూ బెర్రీలు తినటం వల్ల మీరు ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. బ్లూబెర్రీస్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయ పడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. కడుపు చుట్టూ ఉన్న కొవ్వును, బెల్లీ ఫ్యాట్ కరిగించడానికి చక్కటి ఔషధంగా బ్లూబెర్రీస్ దోహదం చేస్తాయి. బ్లూబెర్రీస్ మూత్ర విసర్జనలో సమస్యలను తగ్గిస్తాయి. మూత్రపిండాల నుంచి విషాన్ని బయటకు పంపేందుకు దోహదం చేస్తుంది. డయాబెటీస్‌తో బాధపడుతున్నవారు బ్లూబెర్రీస్ హ్యాపీగా తినొచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది వారిలో ఇన్సూలిన్ నిరోధకతను మెరుగు చేస్తుంది. బ్లూబెర్రీస్‌లో ఉండే అధిక ఆల్కలాయిడ్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది టైప్ 2 డయాబెటీస్‌తో బాధపడేవారు తప్పక తీసుకోవాలని అంటున్నారు. ఈ పండ్లలో సమృద్ధిగా లభించే ఫైబర్ జీర్ణక్రియను సుల



భతరం చేస్తుంది. జీర్ణ సమస్యలను నయం చేస్తుంది. కీళ్లనొప్పులు, ఆస్తమా, కడుపునొప్పి, వాంతులు వంటి సమస్యలకు కూడా బ్లూబెర్రీ చక్కటి ఔషధంగా ఉపయోగపడుతుంది. బ్లూబెర్రీస్ కండరాలను బలోపేతం చేయడానికి.. మెదడు కార్యకలాపాలను ప్రేరేపిస్తాయి. మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాదు.. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు బ్లూబెర్రీస్ తినటంవల్ల మంచి ఫలితం ఉంటుంది. పైగా, ఇది శరీరానికి మంచి హైడ్రేషన్ అందిస్తుంది. బ్లూబెర్రీస్‌లోని విటమిన్ సీ, ఈ కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి మెరిసే.. ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. బ్లూ బెర్రీస్ మధుమేహాన్ని నివారించడమే కాకుండా చర్మాన్ని అందంగా ఉంచుతుంది. ఇందులో ఆంథోసైనిన్స్ అనే పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడతాయి. అలాగే, కంటి చూపును కూడా మెరుగు చేస్తాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తొలి ఇన్నింగ్స్‌లో 348 పరుగులకు ఆల్ అవుట్



ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న రెండో నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత ఏ జట్టుకు 21 పరుగుల స్వల్ప తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. మూడో రోజు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌కు 327 పరుగుల వద్ద తెరపడింది.

ఖలీల్ అహ్మద్ (191704), అన్షుల్ కంబోజ్ (183562), తుషార్ దేశ్‌పాండే (141622), తనుశ్ కోటియన్ (112251), నితీశ్ కుమార్ రెడ్డి (122491) చెలరేగడంతో లయన్స్ భారత తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను దాటలేకపోయింది.

192/3 స్కోర్ వద్ద మూడో రోజు ఆట ప్రారంభించిన లయన్స్ టీ విరామం లోపే మిగతా 7 వికెట్లు కోల్పోయింది. ఇవాళ ఆటలో ఖలీల్ అహ్మద్ నిప్పులు చెరిగాడు. ఇవాళ లయన్స్ కోల్పోయిన 7 వికెట్లలో ఖలీల్ ఒక్కడే 4 వికెట్లు తీశాడు. లయన్స్ చివరి ముగ్గురు ఆటగాళ్లు ఫర్హాన్ అహ్మద్ (24), జోష్ టంగ్ (36 నాటౌట్), ఎడ్వర్డ్ జాక్ (16) ప్రతిఘటించడంతో లయన్స్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

లయన్స్ ఇన్నింగ్స్‌లో టామ్ హెయిన్స్ 54, ఎమిలియో గే 71 అర్ద సెంచరీలతో రాణించగా.. జోర్డర్ కాక్స్ 45, బెన్ మెక్‌కిన్నీ 12, జేమ్స్ ర్యూ 10, జార్జ్ హిల్ 0, క్రిస్ వోక్స్ 5, మ్యాక్స్ హోల్డన్ 7 పరుగులు చేశారు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 348 పరుగులకు ఆలౌటైంది. కేఎల్ రాహుల్ (116) అద్భుతమైన శతకంతో భారత్‌కు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ధృవ్ జురెల్ (52), కరుణ్ నాయర్ (40), నితీశ్ కుమార్ రెడ్డి (34) రాణించారు. యశస్వి జైస్వాల్ (17), అభిమన్యు ఈశ్వరన్ (11), శార్దూల్ ఠాకూర్ (19), తనుశ్ కోటియన్ (15), అన్షుల్ కంబోజ్ (2), తుషార్ దేశ్‌పాండే (11) తక్కువ స్కోర్‌కు ఔటయ్యారు.



# ఘనంగా రింకూ సింగ్ ఎంగేజ్‌మెంట్..



టీమిండియా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్ ఎంగేజ్‌మెంట్ ఆదివారం లక్నోలోని ద సెంట్రమ్ ఫైవ్ స్టార్ హోటల్‌లో ఘనంగా జరిగింది. రింకూ సమాజ్‌వాది పార్టీ ఎంపీ (లోక్‌సభ) ప్రియా సరోజ్‌ను నిశ్చితార్థం చేసుకున్నాడు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రింకూ, సరోజ్ నిశ్చితార్థం రింగులు మార్చుకున్నారు. ఈ వేడుకకు రింకూ, సరోజ్ కుటుంబ సభ్యులతో పాటు క్రికెట్, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

తెలుపు, పింక్ కలర్ ఔట్ ఫిట్‌లలో రింకూ, సరోజ్ జోడీ చూడముచ్చటగా ఉంది. ఈ వేడుకకు యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, అతని భార్య డింపుల్ యాదవ్, బిగ్‌బీ సతీమణి, సమాజ్‌వాది పార్టీ ఎంపీ జయా బచ్చన్, సమాజ్‌వాది పార్టీ సీనియర్ లీడర్ ప్రొఫెసర్ రామ్‌గోపాల్ యాదవ్, ఇక్రా హసన్ (సరోజ్ క్లోజ్ ఫ్రెండ్), బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పియుశ్ చావ్లా, ఉత్తర్‌ప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ తదితరులు హాజరయ్యారు. వేడుక అనంతరం అతిథులకు దేశీయ విందుతో పాటు యురోపియన్ వంటాలను వడ్డించారు. ఎంగేజ్‌మెంట్ వీడియో సోషల్‌మీడియాలో వైరలవుతుంది.

## బెల్జియంపై థ్రిల్లింగ్ విక్టరీ..

ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ సన్నద్ధతలో ఉన్న భారత మహిళల జూనియర్ హాకీ జట్టు యూరప్ పర్యటన ను విజయంతో ఆరంభించింది. ఆదివారం జరిగిన పోరులో బలమైన బెల్జియం ను చిత్తుగా ఓడించింది. తద్వారా ఈ లీగ్‌లో గోల్ కీపర్ నిధి నేతృత్వంలోని టీమిండియా అదిరే బోణీ కొట్టింది. ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడి చేసిన భారత అమ్మాయిలు జట్టుకు 32తో విక్టరీని అందించారు. జూన్ 10న మళ్లీ బెల్జియంతోనే భారత్ తలపడనుంది.



# రెండు నెలలు బ్యాట్ టచ్ చేయలేదు: స్టీవ్ స్మిత్



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్2025 ఫైనల్‌కు సమయం అసన్నమవుతోంది. జూన్ 11 నుంచి 15 వరకు ప్రతిష్టాత్మక లార్‌డ్స్‌లో జరగనున్న తుది పోరులో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు అమీతుమీ తెల్చుకోనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి రెండోసారి ఛాంపియన్‌గా నిలవాలని ఆస్ట్రేలియా భావిస్తుంటే.. మరోవైపు దక్షిణాఫ్రికా తొలి ఐసీసీ టైటిల్‌ను సొంతం చేసుకోవాలని భాస్తోంది.

ఇప్పటికే లండన్‌కు చేరుకున్న ఇరు జట్లు ప్రాక్టీస్‌లో మునిగి తేలుతున్నాయి. ఇక ఫైనల్ పోరుకు ముందు తన ప్రాక్టీస్‌పై ఆసీస్ స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రెండు నెలల పాటు కనీసం బ్యాట్‌ను కూడా తను టచ్ చేయలేదని స్మిత్ చెప్పుకొచ్చాడు.

కాగా ఛాంపియన్స్ ట్రోఫీ2025లో సెమీఫైనల్లో ఆసీస్ ఓటమి తర్వాత.. స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకిచ్చాడు. ఆ తర్వాత తన సహచర ఆటగాళ్లు కొంతమంది ఐపీఎల్‌లో పాల్గొంటే.. మరి కొంతమంది డొమాస్టిక్ క్రికెట్‌లో ఆడారు. కానీ స్మిత్ మాత్రం న్యూయర్క్‌కు వెళ్లి విశ్రాంతి తీసుకున్నాడు. తన తుంటి గాయంపై ట్రైనర్‌తో కలిసి పనిచేశాడు.

"నేను సాధరణంగా ఇంటిలో ఖాళీగా ఉంటే షాడో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటాను. కానీ ఈసారి మాత్రం అందుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. అందుకే న్యూయర్క్‌కు వెళ్లిపోయాను. నేను ఇక్కడికి వచ్చి ప్రాక్టీస్‌లో తొలి షాట్ ఆడేంతవరకు కనీసం బ్యాట్‌ను కూడా టచ్ చేయలేదు.

చాలా రోజులు తర్వాత బ్యాట్ పట్టుకుంటే చాలా కొత్తగా అన్పించింది. రెండు ప్రాక్టీస్ సెషన్ల తర్వాత నా లయను తిరిగి నేను అందుకున్నాను. ఇప్పుడు అంతా బాగానే ఉంది. ప్రస్తుతం ఫిట్‌నెస్ పరంగా కూడా ఎటువంటి సమస్యలు లేవు. 2014లో ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా అలానే ఉన్నాను.

తుంటి గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాను. ఇప్పుడు తిరిగి స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేసేందుకు సిద్దంగా ఉన్నాను. నేను ఇప్పటికీ ఓపెనర్‌గా రాణించగలనని భావిస్తున్నాను. కానీ నేను ఆడిన గత నాలుగు మ్యాచ్‌లలో అంత మెరుగ్గా రాణించలేకపోయాను. ఈ రోజుల్లో టాప్4లో బ్యాటింగ్ చేసే ఎవరైనా ఓపెనర్‌గా రాణించగలరు" అని స్మిత్ ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.



# షూటింగ్ పూర్తిచేసుకున్న కార్తీ సర్దార్ 2

తమిళ నటుడు కార్తీ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రాలలో సర్దార్ ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులోనూ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు తాజాగా సీక్వెల్‌ను రాబోతున్న విషయం తెలిసిందే. పీఎస్ మిత్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మాళవిక మోహనన్ కథానాయకగా నటిస్తుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా షూటింగ్ తాజాగా కంప్లీట్ చేసుకున్నట్లు కార్తీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. థాయిలాండ్‌లోని హావాహిన్ ఎయిర్‌పోర్ట్‌లో చిత్రయూనిట్‌తో కేక్ కట్ చేస్తూ.. సర్ధార్ 2 షూటింగ్ పూర్తయినట్లు తెలిపాడు. 'సర్దార్ 2' సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. పార్ట్ 1కు జీవీ ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడిగా పని చేయగా, సీక్వెల్‌కు యువన్ శంకర్ రాజాను తీసుకోవడం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. అంతేకాకుండా, ఈ సీక్వెల్‌లో స్టార్ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటించబోతున్నారు. 'సర్దార్ 2' చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు.

# ఓటీటీలో ఆకట్టుకుంటున్న రీతూ వర్మ



బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రీతూ వర్మ నటించిన తొలి వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డాని. 'శ్రీకారం' ఫేమ్ బి. కిశోర్ ఈ సిరీస్ కి దర్శకత్వం వహించగా, సూర్య వశిష్ట, శివ కందుకూరి హీరోలుగా నటించారు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కామెడీ, హారర్ వెబ్ సిరీస్ ప్రస్తుతం జియో హాట్ స్టార్ స్ట్రీమింగ్ అవుతుంది. రీతు వర్మ ఓటీటీ లో డెబ్యూ , పల్లెటూరి అమ్మాయి గా క్యారెక్టర్ కి చాలా బాగా సెట్ అయింది అందంగా ఉంది , టీచర్ గా ప్రాబ్లం వస్తే ఎదిరించే అమ్మాయి లాగా బాగా చేసింది. సూర్య వశిష్ఠ స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది , శివ కందుకూరి పల్లెటూరి అబ్బాయి గా బాగా సెట్ అయ్యాడు. సుబ్బరాజు నీ పల్లెటూరి క్యారెక్టర్ లో కొత్తగా అనిపించాడు. చాలా రోజుల తర్వాత కోవై సరళ గారు ఒక మంచి పాత్రలో కనిచించారు... సిరీస్ కి ఫ్రెష్ ఫీలింగ్ అనిపించింది.

# క్యాన్సర్‌తో పోరాటం..

మురారి సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను మురిపించిన బాలీవుడ్ బ్యూటీ సోనాలి బింద్రే. ఆ సినిమాతో ఒక్కసారిగా అభిమానుల గుండెల్లో తన పేరును లిఖించుకుంది. ఆ తర్వాత కూడా తెలుగులో పలు సూపర్ హిట్ సినిమాల్లో చేసింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన బాలీవుడ్ భామ తాను క్యాన్సర్ చికిత్స తీసుకున్న అనుభవాలను పంచుకుంది. ఆ సమయంలో తనకు ఓ స్టార్ హీరో పూర్తి మద్దతుగా నిలిచారని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఎవరు ఆ స్టార్ హీరో తెలుసుకుందామా?

2018లో సోనాలి బింద్రేకు క్యాన్సర్ రావడంతో అమెరికాలోని న్యూయార్క్ వెళ్లి చికిత్స తీసుకుంది. ఆ సమయంలో తన చికిత్స గురించి పదే పదే ఆరా తీశారని తెలిపింది. నేను చికిత్స పొందుతున్నప్పుడు ఒకటి కాదు.. ఏకంగా రెండుసార్లు న్యూయార్క్ వచ్చాడని సోనాలి వెల్లడించింది. తనకు అత్యంత అవసరమైన సమయంలో హీరో సల్మాన్ ఖాన్ అండగా నిలిచారని గుర్తు చేసుకుంది. ఆ సమయంలో తన భర్తకు ఫోన్ చేసి అక్కడ సరైన వైద్యులు ఉన్నారో లేదో తెలుసుకోవాలి.. అంతేకాదు వారితో కూడా మాట్లాడాలని సల్మాన్ అడిగారని తెలిపింది.

అయితే ఇటీవల 'హమ్ సాత్ సాత్ హై' చిత్రీకరణ సమయంలో సల్మాన్ ఖాన్ తీరుపై సోనాలి విమర్శలు చేసింది. తనను కొట్టాలన్నంత కోపం వచ్చిందని తెలిపింది. 1999లో వచ్చిన హమ్ సాత్ హై సినిమా షూటింగ్‌లో సల్మాన్ నన్ను చూసి ముఖం చిట్లించేవాడు. అది చూసి నాకు చాలా కోపమొచ్చేది. తను నచ్చేవాడే కాదు. ఎప్పుడూ పోట్లాడుతూనే ఉండేవాళ్లమని వెల్లడించింది. ఇక సినిమాల విషయానికొస్తే సోనాలి బింద్రే 'ది బ్రోకెన్ న్యూస్' రెండో సీజన్‌లో కనిపించింది.



# కరీంనగర్‌లో సందడి చేసిన మీనాక్షి





వర్ధమాన నటి, హీరోయిన్, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేం మీనాక్షి చౌదరి ఆదివారం కరీంనగర్‌లో సందడి చేశారు. ఉస్మాన్‌పుర (గర్ల్స్ కాలేజీ రోడ్)లో కవిత వెడ్డింగ్ మాల్ సెకండ్ బ్రాంచ్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, మాల్ అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ఉందన్నారు.

మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, కవిత వెడ్డింగ్ మాల్‌లో వస్త్రాలు బాగున్నాయని, అందరికీ అందుబాటు ధరల్లో ఉన్నాయని చెప్పారు. అంతకుముందు షాపు ఎదుట అభిమానులకు అభివాదం చేశారు. డ్యాన్స్ చేసి ఆకట్టుకున్నారు. కరీంనగర్ ప్రజల అభిమానం ఎప్పటికీ మరిచిపోలేనిదని చెప్పారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in